ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ గురువారం । 30 అక్టోబర్ 2025 । ■ 10 పేజీలు



9

## పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

■ రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝూ ■ ఇందారంలో పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

■ జోరుగా రేషన్ బియ్యం దందా ■ రవాణాకు ప్రత్యేక లారీలు
■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మహారాష్ట్రకు ఎగుమతి
■ రోజుకు లక్షల్లో జరుగుతున్న వ్యాపారం
■ లబ్ధిదారుల నుంచి సేకరణ.. క్వింటాళ్లుగా విక్రయం
■ యథేచ్ఛగా మహారాష్ట్రకు తరలింపు
■ కేసులతోనే సరి పెడుతుండడంతో మళ్లీ అదే దందా
■ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇష్టారాజ్యం
■ పీడీ యాక్టుకు అవకాశం ఉన్నా
దృష్టి సారించని అధికారులు



వివరాలు 9 లో

# పేదల బియ్యం.. ఫర్ సేల్..!



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతోంది. పక్కనే మహారాష్ట్ర ఉండడంతో ఇక్కడ తక్కువ ధరకు కొని అక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇక్కడ ఒక్కో కుటుంబం నుంచి కిలల లెక్కన కొనుగోలు చేసి క్వింటాళ్ల లెక్కన బయట విక్రయిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు అప్పుడప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు తప్పితే లోతుగా దర్యాప్తు చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. దీంతో ప్రజాపంపిణీ బియ్యం పక్కదారి పడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన తరువాత కొన్ని నెలలు వరకు స్తబ్దుగా ఉన్న రేషన్ బియ్యం వ్యాపారులు ఇప్పుడు అక్రమ బియ్యం రవాణాకు తెరలేపారు. రాజకీయ అండదండలతో వ్యవహారానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రేషన్‌బియ్యం సేకరణకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ముఠాలు పని చేస్తున్నాయి. చైన్‌సిస్టంలా పని చేస్తూ ఒకరినుంచి ఒకరు ప్రజల నుంచి బియ్యం సేకరిస్తు న్నారు. వాటిని పెద్దమొత్తంలో సేకరించి మహారాష్ట్రకు తరలిస్తూ సొమ్ము చేసు కుంటున్నారు. చాలా మంది దీనిని వృత్తిగా మలుచుకుంటున్నారు. నిత్యం రవాణా జరుగుతూనే ఉన్నా ఎప్పుడో ఒక్కసారి పట్టుబడటం గమనార్హం.





9

### రోడ్డు పనులు త్వరితగతిన

## పూర్తి చేయాలి

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం భీంపూర్ మండలంలోని గొల్లఘాట్ గ్రామంలో పీఎం-జన్మన్ పథకం ద్వారా మంజూరైన రహదారి పనులను పరిశీలించారు. పనులు ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్, పంచాయతీ రాజ్ ఈఈ శివరాంను ఆదేశించారు.

## నిండా ముంచిన.. మొంథా

■ ఎడతెరిపిలేని వర్షం ■ నేలవాలిన వరి పంట ■ అన్నదాతల్లో ఆందోళన



మొంథా తుఫాన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలను వణికించింది. మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓమోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. పొట్టకొచ్చిన వరి నేలకొరగగా మేకలు, గొర్రెలు మృత్యువాత పడ్డాయి. పలుచోట్ల ఇళ్లు కూలాయి, కాజ్‌వేలు కోతకు గురయ్యాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వాన కారణంగాపంట నష్టం భారీగా జరిగింది. పత్తి తీసే సమయంలో తుఫాన్ రావడంతో చేనుపైనే పత్తి మొలకెత్తి రైతులకు తీవ్రనష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం కష్టించి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటలు చేతికందే సమయంలో ప్రకృతి ఆగ్రహానికి గుర్రై నీటి పాలవుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు10లో



ముధోల్‌లో.. 2

## చిరుత కలకలం

ముధోల్ మండల కేంద్రంలో చిరుత సంచారం కలకలం రేపింది. బుధవారం తెల్లవారుజామున కంటి ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారిపై చిరుత పులి ఒక్కసారిగా వాహనాల ముందు ప్రత్యక్షమైంది. దీంతో స్థానికులు, పశువుల కాపరులు భయాందోళనకు గురయ్యారు. జలాల్‌సాబ్ చెరువు సమీపంలో చిరుత పులి కనిపించిందని గ్రామస్తులు తెలిపారు.

### మాదకద్రవ్యాలను

## అరికట్టేందుకు కృషి చేయాలి

కుమ్రంభీం ఆసిఫాబాద్ ఆకలెక్టర్ వెంకటేష్ దోత్రే

### సకల సదుపాయాలలో

## విద్యార్థులకు నాణ్యమైన విద్య

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



# పకడ్బందీగా వరి కొనుగోలు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**లోకేశ్వరం, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం లోకేశ్వరం మండలంలోని హవర్గా గ్రామంలో పీఏసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, టార్పాలిన్లు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయా అని తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కేంద్రంలో నిర్వాహకుల వివరాలు, మద్దతు ధర, టోల్ ఫ్రీ నంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. టెంట్, త్రాగునీటి వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు, వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి, పంట రుసుము సకాలంలో రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని సూచించారు. అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పిస్తోందని, రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. ధాన్యాన్ని శుభ్రపరిచి, తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, టోల్ ఫ్రీ నంబర్ 9182958858 ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిసిఓ నర్సయ్య, జిల్లా పౌర సరఫరా అధికారి రాజేందర్, పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, తహసీల్దార్ భోజన్న, ఎంపిడిఓ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

**ఇచ్చోడ, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
బుధవారం మండలంలోని గుండాల గ్రామంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు,ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఆధ్వర్యంలో గుండాల గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గుండాల గ్రామ పరిధిలో మొత్తం 36 బైక్‌లు, 6 ఆటోలు, 2 ట్రాక్టర్లు తగిన రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా గుర్తించి వాటిని స్వాదినం చేసుకొన్నారు. తరువాత అడిషనల్ ఎస్పీ కాజల్ సింగ్ మాట్లాడుతు, గుండాల గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సుకోసమే కృషి చేస్తారని, యువత ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని,అలాగే సైబర్ క్రైమ్ గురించిప్రజలకువివరించారు.సైబర్ నేరం జరిగిన 24 గంటల లోపులో 1930 నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే, అటువంటి నేరాలను నివారించవచ్చని చెప్పారు.అలాగే మాదకద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్) వంటి వాటికి అలవాటు పడకూడదని ప్రజలకు సూచించారు.మరియు గుండాల గ్రామ ప్రజలు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవా లనిమరియు సెకండ్‌హ్యాండ్ బైక్‌లు (అన్ని పాత వాహనాలు) కొనుగోలు చేసేటప్పుడు సమస్యలు ఎదురకూడదనే ఉద్దేశ్యంతో, సెకండ్‌హ్యాండ్ బైక్ కొనుకున్న వెంటనే మీ పేరును గ్రహణ/రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ బండారి రాజు మరియు ఎస్ ఐ వి.పురుషోత్తం,గుడిహత్నూర్ ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్, నేరడిగొండ ఎస్ ఐ ఇమ్రాన్, సిరికొండ ఎస్ ఐ పూజ,ఇచ్చోడ సర్కిల్ పోలీస్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.





## ముధోల్‌లో కలకలం రేపిన

# చిరుత సంచారం

**ముథోల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
ముధోల్ మండల కేంద్రంలో చిరుత సంచారం కలకలం రేపింది. బుధవారం వేకువజామున కంటి ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారిపై చిరుత పులి ఒక్కసారిగా వాహనాల ముందు ప్రత్యక్షమైంది. దీంతో స్థానికులు, పశుకాపరులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇటీవల జలాల్‌సాబ్ చెరువు సమీపంలో కూడా చిరుత పులి కనిపించిందని గ్రామస్తులు తెలిపారు. అడవుల నుంచి బయటకు వచ్చి జనసంచారం ఉన్న ప్రాంతాల్లో తిరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. పంట పొలాల్లోకి వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. చిరుత పులి వంటి క్రూర జంతువులు గ్రామాల దరిదాపుల్లో సంచరించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. విషయం తెలిసిన అటవీశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాల్లో పరిశీలన నిర్వహించారు. చిరుత పులి కాళ్ల ముద్రల ఆధారంగా దాని సంచార మార్గాన్ని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు.



# పోలీసుల క్యాండిల్ ర్యాలీ

**లోకేశ్వరం, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం సాయంత్రం లోకేశ్వరం మండలం కేంద్రంలో ఎస్సై జి అశోక్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌక్ నుండి. ప్రారంభమై పోలీస్ స్టేషన్ వరకు సాగింది.ఈ సందర్భంగా పోలీస్ వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మానియామని,ప్రతి ఒక్కరు వారి సేవలను స్మరించుకోవాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవాన్ని పెంపొందించడంలో తోడ్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



# రిమ్స్ వైద్యులపై ఆరోపణలు సరికాదు : రిమ్స్ డైరెక్టర్ జై సింగ్

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగి అంశంపై రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్ స్పష్టీకరణ ఇచ్చారు. బుధవారం సాయంత్రం ఆసుపత్రి డైరెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బేలా మండలం సదల్పూర్ గ్రామానికి చెందిన టీకం పోతుభాయి అక్టోబర్ 6న రిమ్స్‌లో చేరినట్లు తెలిపారు. రోగిపై అక్టోబర్ 7న సీటీ స్కాన్, 11న ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. రోగి స్థితిని స్వయంగా పరిశీలించి, మెరుగైన చికిత్స అందించాలంటూ జనరల్ మెడిసిన్ విభాగ వైద్యులకు సూచించినట్లు తెలిపారు. వ్యాధి పూర్తి నిర్ధారణ కోసం కాంట్రాస్ట్ ఎంఆర్ఐ అవసరమని రేడియాలజీ నిపుణులు సూచించగా, ఆ ఇంజక్షన్ సాధారణంగా అరుదుగా ఉపయోగించే ఔషధమని చెప్పారు. ఆ ఔషధం ప్రభుత్వ టెండర్ జాబితాలో లేకపోవడంతో స్థానిక ఔషధ సరఫరాదారులను సంప్రదించగా అందుబాటులో లేదని, అనంతరం హైదరాబాద్‌లోని ఏజెన్సీలను సంప్రదించినప్పటికీ వరుస సెలవుల కారణంగా సరఫరా ఆలస్యమైందని వివరించారు. అయితే మానవతా దృక్పథంతో వెంటనే చర్యలు తీసుకొని ఆ ఔషధం ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా రిమ్స్ యాజమాన్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రోగి కుటుంబ సభ్యులకు పరిస్థితి వివరించగా, వారి అభ్యర్థన మేరకు డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఔషధం లభ్యమైందని కుటుంబానికి రిమ్స్ యాజమాన్యం సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్వయంగా బేలా మండలం సదల్పూర్ గ్రామానికి వెళ్లి రోగి కుటుంబానికి వివరాలు తెలియజేసి, రిమ్స్‌లోనే చికిత్స కొనసాగించవచ్చని సూచించినట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రిమ్స్ ఆసుపత్రి వైద్యులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పిఎసిఎస్. కేంద్రాలు రైతుల కోసం బాధ్యత యుతంగా పనిచేయాలి

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరిగితే సహించేది లేదు
- అధికారులు, నాయకులు బాధ్యత యుతంగా పని చేయాలి
- సాయా కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రామరావ్ పటేల్

**లోకేశ్వరం, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.బుధవారం భైంసా మార్కెట్ యార్డ్‌లో ప్రభుత్వ సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు.వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు లో జాప్యం జరిగిందని, రైతులకు ఇబ్బందులు కలుగ కుండా కుభీర్ మండలం లో మూడు కేంద్రాలు, ప్రతి మండలం లో రెండు చొప్పున కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం సొయా కు క్వింటాలుకు 5328 రూపాయల ధర ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు అర్థికాభివృద్ధి సాధించాలన్న ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాలకు వరి కొనుగోలు కేంద్రాల బాధ్యత అప్ప చెప్పడం జరిగిందన్నారు. పి. ఎ. సి. ఎస్. కేంద్రాలు రైతుల కోసం బాధ్యత యుతంగా పనిచేయాలని సూచించారు. రైతుల కోసం పని చేసే సంఘాల కు కమిషన్ లు ముఖ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎ రాష్ట్రములో లేని విధంగా జొన్న,శనగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు నిరంతరం రైతుల శ్రేయస్సు కై పాటు పడాలని లాభల కోసమైతే స్వంత వ్యాపారం చేసుకోవాలని సూచించారు. జొన్న, శనగ కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలని లేని పక్షం లో చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ పని తీరు ను ఎమ్మెల్యే అభినందించింది, రైతుల పక్షాన ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్, తహసీల్దార్‌లు. పాక్స్ చైర్మన్‌లు, ఆత్మ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## స్టాక్ మార్కెట్ పేరుతో ప్రజలను
# మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
స్టాక్ మార్కెట్.. ఐపీఓ ఆన్‌లైన్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో ప్రజలను మోసం చేసిన ఒకరిని అరెస్టు చేసినట్లు కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అశోక్ అనే వ్యక్తి వాట్సాప్ గ్రూప్ సృష్టించి.. అందులో 108 మందిని చేర్చాడు. స్టాక్స్, ఐపీఓ ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు కాగజ్ నగర్ పట్టణానికి చెందిన పలువురు 5.7.2025న కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఇందులో 26 మంది బాధితులకు రూ. 76,50,000 డబ్బును స్టాక్స్ పేరుతో ఇన్వెస్ట్ చేసినట్లు గుర్తించి.. డి ఫోర్ సీ బృందం తమ సాంకేతిక పరిజ్ఞానంతో గ్రూప్ అడ్మిన్ అయిన నిందితుడు అశోక్ ను గుర్తించి పట్టుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు సోషల్ మీడియా పెట్టుబడులు, ఆఫర్లు, ఆన్లైన్ స్టాక్ ఇన్వెస్ట్మెంట్‌లను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు.

# వ్యవసాయ మోటార్ దొంగలు

**మామడ, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ గ్రామం శివారులోని పంట చేనుల నుంచి వరుసగా ఇప్పటివరకు ఐదు మోటార్లు చోరీకి గురవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పుట్టి సాయన్న అనే రైతు మంగళవారం పసుపు పంటకు నీరు అందించి బుధవారం ఉదయం వచ్చి చూసేసరికి మోటార్ కనిపించకపోవడంతో ఆందోళన చెందాడు. ఇలా మోటార్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించడంతో అన్నదాతలు అయోమయంలో పడుతున్నారు. రైతులు మళ్లీ మోటారు కొనుగోలు చేయాలంటే అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**నార్నూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని స్టాఫ్ నర్స్ మడవి జంగుబాయి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా సుంగాపూర్ గ్రామంలో పీఎం జన్ మాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధుల భారిన పడే అవకాశాలు ఉంటాయన్నారు. వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత కూడా పాటించాలన్నారు. జ్వరం, దగ్గు, జలుబు వంటి వ్యాధుల బారిన పడితే తక్షణమే వైద్య చికిత్సలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ గంగాదేవి, సావిత్రి, జై భారత్ జిల్లా అధ్యక్షుడు పెందోర్ దీపక్, గ్రామ పెద్దలు ఉన్నారు.



# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య





**మందమర్రి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఉప తహసిల్దార్ సంతోష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చేప పిల్లల పెంపకంతో
# మత్స్యకారులకు ఉపాధి
### ఎమ్మెల్యే పాల్వాయి హరిష్ బాబు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
చేప పిల్లల పెంపకంతో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే పాల్వాయి హరిష్ బాబు అన్నారు. బుధవారం సిర్పూర్ టి మండలంలోని కోసినీ డ్యాంలో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ద్వారా చెరువులు, కుంటలు, డ్యామ్ లు ప్రాజెక్టుల్లో చేప పిల్లలను పెంచుతున్నట్లు చెప్పారు. మత్స్యకారులు వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కోసిని డ్యామ్ ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## వరద ప్రభావిత ప్రజలకు
# నెస్లే నిత్యావసర కిట్ల అందజేత

**నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు సాయంగా నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను నెస్లే సంస్థ తరపున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అందజేశారు. జిల్లాలో వరదల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు సాయం అందించాలనే ఉద్దేశంతో నెస్లే సంస్థ మొత్తం 600 నిత్యావసర సరుకుల కిట్లను అందజేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కిట్లు వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కలెక్టర్ అన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన నెస్లే సంస్థ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెస్లే సంస్థ మేనేజర్ వసీం అహ్మద్, బోస్కో నెట్ ప్రతినిధి సత్యనారా యణ, ధపాస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ముంపు ప్రాంతాల్లో సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దేగామా ముంపు బాధితులకు న్యాయం చేసేవిధంగా చూడాలని గతంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని కోరగా బుధవారం రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు. అధికారాలతో కలిసి సర్వేలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ అధికారులతో మాట్లాడుతూ పకడ్బందిగా సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, సర్వే ఆధారంగా బాధితులకు న్యాయం చేసేవిధంగా జిల్లా ఇంచార్జి మంత్రితో మాట్లాడుతానని ఎవరు అధైర్య పడవద్దు అని ఇది ప్రజా పాలన ప్రభుత్వం అని బాధితులకు తెలిపారు. అంతే కాకుండా మండలంలోని భూతాయి బి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ అధ్యక్షులు బొడ్డు గంగయ్య, మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్ పనులు వేగవంతం చేయాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందేలా ప్రాథమిక



ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, పనుల్లో నాణ్యతకు లోటు లేకుండా ఉండాలని ఆదేశించారు. అలాగే, వరద వలన దెబ్బ తిన్న పనుల పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ప్రాజెక్ట్ పై పనుల వేగం పెంచాలని సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ దృష్ట్యా ఈ పనులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ శాఖల మధ్య సమన్వయం సాధించి అడ్డంకులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ చందు జాదవ్, ఈఈ ఇరిగేషన్ అనిల్, డిఈ పిఆర్ తుకారాం తదితర అధికారులు పాల్గొన్నారు.



### పత్తి మద్దతు ధర పొందాలంటే

## 8 నుంచి 12 శాతం తేమ ఉండాలి

కాసిపేట, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

పత్తి మద్దతు ధర పొందాలంటే తేమ శాతం 8 నుంచి 12 శాతం ఉండాలని కాసిపేట మండల వ్యవసాయాధికారి చల్ల ప్రభాకర్ సూచించారు. బుధవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని మల్కెపల్లి, గోండుగూడెంలో కపాస్ కిసాన్ యాప్, కౌలు రైతుల రిజిస్ట్రేషన్, పత్తి కొనుగోళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఏవో చల్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో పత్తి కొనుగోలు సీసీఐ కేవలం కపాస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే చేపడుతారని, ప్రతి రైతు యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం, స్లాట్ బుక్ చేసుకోవడం ఉంటుందన్నారు. దీంతో పాటు పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు డి. శ్రీధర్, సంధ్యా రాణి, రైతులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయండి



జన్నారం, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నవంబర్ 1 ఒకటవ తారీఖున చాలో హైదరాబాద్ కార్యక్రమం ఆత్మగౌరవ సభ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జన్నారం మండల అధ్యక్షుడు కొండకూరి ప్రభుదాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరులతో మాట్లాడారు. మన భారత దేశ అయ్యున్న నాజయస్థానం సుప్రీం కోర్టు లో అక్టోబర్ 7వరికి సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ ముందు బెంచిపై వాదనలు వినిపిస్తున్న సమయంలో బూటు విసరడం హేమమైన చర్య అన్నారు. ఇలాంటి ఘటనాలు పునరావృతం కాకుండా ప్రత్యేక కఠిన చట్టాలు చేయాలని అన్నారు. హైదరాబాదులో నిర్వహించే ఈ నిరసన కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల సభ్యులు ఉద్యోగులు కార్మికులు కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## బీఎస్పీ జిల్లా ఇంచార్జీల నియామకం

మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

మంచిర్యాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జీలను బిఎస్పి తెలంగాణ చీఫ్ ఇబ్రామ్ శేఖర్ నియమించారు. మంచిర్యాల జిల్లా ఇన్చార్జిలుగా ధాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబులకు బుధవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ నిషాని రామచంద్రం, కో ఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు, రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## బైక్ కొనివ్వలేదని మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

కాసిపేట, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

బైక్ కొనివ్వలేదని మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య చేసుకున్నాడు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దిమాడ గ్రామానికి చెందిన ఆదె సాయి కుమార్(20) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు దేవాపూర్ ఎస్ఐ గంగారాం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు..సాయి కుమార్ తన తల్లి గుంగు బాయితో కలిసి దేవాపూర్ మద్దిమాడలో నివాసం ఉంటున్నారు. సాయి కుమార్ స్థానిక మెకానిక్ షాప్ లో పని చేస్తున్నాడు. గత కొంత కాలంగా బైక్ కొనివ్వాలని కోరుతున్నాడని, మంగళవారం అర్థ రాత్రి ఇంటికి మద్యం తాగి వచ్చి బైక్ కొనివ్వాలని కోరినట్లు తెలిపారు. నగదు లేదని చెప్పడంతో తల్లిని భయటకు వెళ్లగొట్టి ఇంట్లో పడుకున్నాడు. రేకుల షెడ్డులో భయట పడుకున్న తల్లి బుధవారం ఉదయం లేచి ఇంటి తలుపులు తీయగా తీయకపోవడంతో కిటికిలో నుంచి చూడగా ఉరి వేసుకొని ఉన్నాడు. కేకలు వేయడంతో పక్క ఇంటి వాళ్లు వచ్చి తలుపులు తీసి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే సాయి కుమార్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు తల్లి గుంగు బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అత్యున్నత సేవే రక్తదానం చేయడం



### ఎస్పీ కాంతిలాల్ పాటిల్

### పోలీస్ అమరవీరుల సంస్మరణలో రక్తదాన శిబిరం

ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ లాల్ పాటిల్ ఎఎస్పి చిత్తరంజన్‌తో కలసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం మనిషి చేయగలిగే అత్యున్నత మానవతా సేవ అని, ఈ దానం మరొకరి ప్రాణానికి ప్రాణాధారమవుతుందని తెలిపారు. పోలీసు ఉద్యోగం అంటే కేవలం చట్ట పరిరక్షణ మాత్రమే కాకుండా, ప్రజల జీవన రక్షణ కూడా అని అన్నారు. అమరవీరుల జ్ఞాపకార్థం నిర్వహించే సేవా కార్యక్రమాలు వారికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రక్తదానానికి ముందుకొచ్చిన 103 మంది స్థానిక యువతకు, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సభ్యులకు ఎస్పీ అభినందనలు తెలిపారు. వారి సేవాభావం సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీని నిర్వహించనున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, సిఐలు, ఆర్ఐలు, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, పోలీస్ స్టేషన్ సిబ్బంది, హోం గార్డులు, యువత పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం



ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్ రావు, మాజీ ఎంపీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగెల మల్లికార్జున యాదవ్ అన్నారు. వారి తండ్రి క్రీ.శే. అరిగెల లక్ష్మయ్య 33వ వర్ధంతిని పురస్కరించుకొని ఇటీవల చిర్రకుంట గ్రామంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుల సూచన మేరకు 60 మందిని బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో బీపీ, షుగర్, సీబీపీ పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక వాహనం లో వారిని ఆదిలాబాద్ లోని ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి కి పంపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది దీపక్ రావు, జిల్లా యూత్ అధ్యక్షులు గాజుల రాజేంద్ర ప్రసాద్, మండల అధ్యక్షులు సుంకరి పేంటు, మురళి గౌడ్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



### హరీష్ రావును పరామర్శించిన

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

మాజీమంత్రి తన్నీరు హరీష్ రావును ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. నిన్న హరీష్ రావు తండ్రి నారాయణ రావు అనారోగ్యంతో పరమపదించిన సంగతి తెలిసిందే. దీంతో బుధవారం హైదరాబాద్ లోని హరీష్ రావు స్వగృహంకు వెళ్లిన ఎమ్మెల్యే నారాయణ రావు ఫొటోకు పూలమాల వేసి శ్రద్ధాంజలి తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)

రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అన్నారు. బుధవారం సిర్పూర్ - టి మండలం టోకిని, పారిగాం, కౌటాల మండలం వెరవెల్లి, కుంబారి, గుడ్లబోరి, మండలం కోసిని, సీతానగర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ధాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనలకు లోబడి రైతుల వద్ద నుండి ఆఖరు గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు చేసిన దాన్యం రక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏరియా లక్ష్య సాధనకు సహకరించాలి

## ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

**మందమర్రి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

సింగరేణి యాజమాన్యం ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్య సాధనకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనకు సహకరించారో, అదేవిధంగా ఇక ముందు సైతం సహకరించాలని యూనియన్ నాయకులను ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన కార్మికుల పలు సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘమైనా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)తో 11వ ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి



అభివృద్ధిలో, ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి సైతం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా గడిచిన స్ట్రక్చరల్ సమావేశాలలో జరిగిన పనుల పురోగతిని చర్చించారు. గుర్తింపు సంఘ నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాల్సింది గా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిఎం స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డిజిఎం ఈ అండ్ ఎం ఎం సురేష్, సివిల్ ఎస్ఈ రాము, ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ ఎం మధు కుమార్, డివైపిఎం సందీప్, ఏరియా ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యాభివృద్ధికి చర్యలు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

గిరిజన విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎసిఎంఓ పుర్క ఉద్దవ్ అన్నారు. బుధవారం తిర్యానీ మండలంలోని జెండా గుడా, భీంజిగూడ,బుగ్గ గూడ పాఠశాలలను సందర్శించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేస్తున్న నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు, దుస్తువులు, బెంచీల క్వాలిటీని పరిశీలించారు. విద్యా బోధనపై ఉపాధ్యాయులకు సూచనలు,సలహాలు అందజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన ఎంపీడీవో



**మందమర్రి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ పరిశీలించారు. బుధవారం మండలంలోని సారంగపల్లి, చిరకుంట గ్రామాల్లో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. అధికారుల సూచన మేరకు నిర్మాణాలు చేపట్టాలని, ఇంటి నిర్మాణంలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలను పరిశీలించిన ఆయన మురుగు కాలువలల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి పారిశుద్ధాన్ని మెరుగు పరచాలని సూచించారు. పారిశుద్ధ చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు.

## పశువులకు టీకాలు వేయించాలి

**జైనూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి సికెందర్ అన్నారు. జైనూర్మండలంలోని జంగాం గ్రామాల్లోపశువులకు గలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేసి గాలి కుంటు వ్యాధి నివారణా టీకాలుపంపిణీ చేశారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల యజమానులు గోజాతి, గేదేజాతిపశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని, టీకాలపంపిణీ శిబిరాలు అన్ని గ్రామాల్లో నిర్వహించడంజరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# చదరంగం పోటీల నిర్వహణకు ప్రతినిధుల ఎంపిక



## జిల్లాకు చెందిన ఈగ కనకయ్య ఎంపిక

**మందమర్రి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

గోవాలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 27 వరకు నిర్వహిస్తున్న ఫీడే ప్రపంచ చదరంగం పోటీలు-2025 నిర్వహణకు తెలంగాణ చెస్ అసోసియేషన్ నుండి ప్రతినిధులను ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్ లోని హెూటల్ తాజ్ డెక్కన్ లో నిర్వహించిన సమావేశానికి అఖిల భారత చెస్ సమాఖ్య రాష్ట్ర ప్రతినిధి కేఎస్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెస్ అసోసియేషన్ నుండి ప్రపంచ చెస్ పోటీల నిర్వహణ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు చెందిన అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈగ కనకయ్యతో పాటు నల్గొండ జిల్లా చెస్ కార్యదర్శి, ఇంటర్నేషనల్ ఆర్బిటార్ కే కరుణాకర్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డాల శ్రీనివాస్, తెలంగాణ చెస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి ఈ అన్వేష్, బి ప్రశాంత్ లను ఎంపిక చేశారు. వీరంతా గోవాలో జరుగుతున్న ప్రపంచ చదరంగ పోటీల నిర్వహణకు తరలి వెళ్ళనున్నారు. ఈసందర్భంగా ప్రపంచ చదరంగా పోటీల నిర్వహణకు ఎంపికైన ప్రతినిధులు మాట్లాడుతూ, 2002లో తొలిసారి ఈ పోటీలను హైదరాబాద్ లో నిర్వహించారని గుర్తు చేశారు. గోవాలో నిర్వహించే ప్రపంచ పోటీల్లో 206 మంది దిగ్గజ ఆటగాళ్లు నాకౌట్ పద్ధతిలో 8 రౌండ్స్ జరిగే పోటీల్లో పాల్గొంటారని, విజేతలకు సుమారు 17 కోట్ల రూపాయల నగదు బహుమతి అందించనున్నారు తెలిపారు. ఈ అవకాశం లభించినందుకు హర్శ్యం వ్యక్తం చేస్తూ, అఖిలభారత చెస్ సమాఖ్య రాష్ట్ర ప్రతినిధి కేఎస్ ప్రసాద్ కు, తెలంగాణ చెస్ అసోసియేషన్ సభ్యులకు, ప్రతి ఒక్కరికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## అక్రమ కట్టడాలపై మున్సిపల్ అధికారుల చర్యలు

**లక్షెట్టిపేట, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

అక్రమ కట్టడాల కట్టడికి మున్సిపాలిటీ అధికారులు మున్సిపల్ పరిధిలో సరైన అనుమతులు లేని కట్టడాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. బుధవారం పట్టణంలోని పలు వార్డ్ లలో మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు సిబ్బంది సరైన అనుమతులు లేని పలు కట్టడాలను గుర్తించారు. పలు వార్డ్ లలో పురపాలికకు పన్ను చెల్లించకుండా సరైన అనుమతులు లేని భవన నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. గడువులోపు సంబంధిత అనుమతులు తీసుకోకపోతే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలుంటాయిని కమీషనర్ పేర్కొన్నారు.

## బంద్‌ను విజయవంతం చేయండి

**నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ నేడు నిర్వహించే బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ దిగంబర్ పేర్కొన్నారు. విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే విద్యార్థులకు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

ఎటువంటి తేమ పరీక్ష లేకుండా పూర్తిస్థాయిలో రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్‌కు బుధవారం బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ వ్యవసాయం పై ఈ ఏడాది వాతావరణ దుష్ప్రభావం పడిందన్నారు. ఈ ఏడాది అధిక వర్షాలతో పత్తి చెట్లకు ఖాతా, పూత విపరీతంగా రాలిపోయి పంట కేవలం 20% నుండి 30% మాత్రమే దిగుబడి వచ్చేలా ఉంది దీంతో రైతులకు కనీస పెట్టుబడి డబ్బులు కూడా వచ్చేలా లేవు కౌలు రైతుల పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉందన్నారు. రైతుల సమస్యలను తీసుకెళ్లి తేమ పరీక్ష లేకుండ పూర్తి స్థాయిలో పత్తి కొనుగోలు చేసే విధంగా



దోహదపడాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ, పిప్పిరి సమ్మన్న,గుడికందుల రాము తదితరులు ఉన్నారు.

# నిర్మల్‌లో వైద్యుల అవగాహన ర్యాలీ

**నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ప్రపంచ స్ట్రోక్ పక్షవాత దినోత్సవం వైద్యులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. వైద్యులు మనోజ్ భరత్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యులు వైద్య సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. ఆస్పత్రి నుంచి ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వరకు ర్యాలీ నిర్వహించిన వైద్యులు. పక్షవాతం రావడానికి గల కారణాలను నివారణ పద్ధతులను రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దామెర రాములు డాక్టర్ కృష్ణంరాజు యోగేష్ కుమార్ నరసింహారెడ్డి వైద్య సిబ్బంది నేరెళ్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

## రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝూ





**జైపూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ పేర్కొన్నారు. జైపూర్ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇందారంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విధినిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను సమాజం ఎప్పటికి మర్చిపోదన్నారు. వారి జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులు చేసే సేవా కార్యక్రమాలకు ప్రజలు, యువత సహకరించినప్పుడు పోలీసుల ఉత్సాహం, విశ్వాసం రెట్టింపు అవుతుందన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలను స్మరిస్తూ వారిని ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర, దేశ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి, తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు శాఖ గురించి తెలు సుకోవడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వ హిస్తున్నామని తెలిపారు. స్లీపర్ డాగ్స్ వాటి ప్రతిభతో ఆక ట్టుకోగా విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. కమిషనరేట్ ఆధ్వ ర్యంలో చేపట్టిన ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరి చింది. అనంతరం రక్తదానం చేసిన వారికి సీపీ ప్రశంసాప త్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో మంచి ర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, పోలీసులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాడి అరెస్టు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

సైబర్ నేరగాడు అరెస్ట్ అయి సంఘటన కాగజ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. మధ్యప్రదేశ్ కు చెందిన ఓ సైబర్ నేరగాడిని అరెస్టు చేసినట్టు కాగజ్ నగర్ ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు. ఆగస్టు 5, 2025లో ఆన్ లైన్ లో రూ.45,790 సైబర్ మోసానికి గురైనట్లు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. డీఫోసీ బృందం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారాలతో ట్రేస్ చేయగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సాత్నా జిల్లాకు చెందిన ఆశిష్ కుమార్ గా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# పొలంలో 320 గంజాయి మొక్కలు

**తలమడుగు, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు హాని కలిగించే మాదక ద్రవ్యాలను పండించిన వ్యాపారంగా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రాధిక అన్నారు. తలమడుగు మండలంలోని న్యూ నందిగామ గ్రామ శివారులో గల కనక ఇస్రో తన వ్యవసాయ పొలంలో గాంజా పండిస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారం వేరకు ఆ పొలంలో వెతకగా 320 గంజాయి మొక్కలు కనిపించాయి. ఆ మొక్కలను స్వాధీనం చేసుకొని గంజాయి పండించినటువంటి ఇస్రో పై కేసును నమోదు చేసినట్లు ఎస్సై రాధిక వెల్లడించారు.



# హరీష్ రావును పరామర్శించిన అల్లోల



**నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందడంతో బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆయనను పరామర్శించారు. సత్యనారాయణ రావు చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు స్థానిక నాయకులు ఉన్నారు.

# జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు

**నిర్మల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో వచ్చేనెల 4న జిల్లాస్థాయి యువజనోత్సవాలు 2026 నిర్వహిస్తున్నట్టు జిల్లా క్రీడలు యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ యువజన ఉత్సవాల్లో 15 నుండి 19 వరకు యువకులు వ్యాసరచన ఉపన్యాస పోటీలు కళా రంగం సాహిత్యం తదితర రంగాల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పోటీలో పాల్గొనేవారు పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

# కుమ్రంభీం జిల్లాలో మోస్తరు వర్షం



**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై సాయంత్రం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. తుఫాన్ ప్రభావంతో జిల్లాలో మరో రెండు మూడు రోజుల వర్షాలు కురిసే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతినే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కోతలు, పత్తి తీత పనులు చేపడుతున్న రైతులకు తుఫాన్ ప్రభావంతో నష్టం వాటిల్లనుంది. సిర్పూర్(టి)లో అత్యధికంగా 32.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కాగజ్‌నగన్‌లో 22.8, కౌటాలలో 22.3, ఆసిఫాబాద్‌లో 14.0, రెబ్బెనలో 12.0, లింగాపూర్‌లో 11.5, వాంకిడిలో 10.8 , బెజ్జూరులో 10.0, తిర్యాణిలో 8.8, సిర్పూర్ (యూ), జైనూరు మండలాల్లో 8.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. దహెగాంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతింటున్నాయి. మండల వ్యాప్తంగా 25 వేల ఎకరాల్లో పత్తి, పది వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. పత్తి ఏరివేత దశలో వర్షాలు కురుస్తుండడంతో డిసి పోయి నేల పాలు అవుతుందని వాపోతున్నారు. అలాగే వరి పైరు కోత దశలో ఉండడంతో ఈదురుగాలులకు నేల పాలవుతుందని ఆవేదన చెందుతున్నారు. సిర్పూర్(యు)లో మొంథా తుఫాన్ ప్రభావంతో మండలవ్యాప్తంగా బుధవారం మోస్తరు వర్షం కురిసింది. తుఫాన్ ప్రభావం కారణంగా మబ్బులు కమ్ముకున్నాయి. తుఫాన్ ప్రభావంతో పత్తి, వరి పంటలు దెబ్బతింటాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.



# మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషి చేయాలి

## కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఏఎస్పీ చిత్తరంజన్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి జిల్లాలో మాదకద్రవ్యాల నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుమరం భీం జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా, విక్రయించినా వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సాగు చేసే వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధిని నిలిపివేస్తామని అన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని గుర్తించి పునరావాస కేంద్రానికి తరలించాలని సూచించారు. పత్తి కొనుగోలులో ప్రభుత్వం చేపట్టిన కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు వివరించే సమయంలో గంజాయి సాగు వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గంజాయి రవాణా చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాలయాలు ఉన్న ప్రాంతాలలో పాన్ టేలాలు ఉండకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వసతి గృహాలు, కళాశాలల వద్ద ప్రత్యేకంగా నిఘా నిర్వహించాలని సూచించారు. టోల్ ప్లాజాల వద్ద తనిఖీలు చేపట్టాలని, బస్టాండు ప్రాంతాలలో అనుమానస్పదన వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామాలలో, విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ గంజాయి సాగు, అక్రమ రవాణా, వినియోగంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటి వరకు 69 కేసులు నమోదు చేసి 120 మందిని జైలుకు పంపించామని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వాహిదుద్దీన్, జిల్లా రవాణా శాఖ అధికారి రాంచందర్, జిల్లా వైద్యాధికారి సీతారాం, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డీఐఈవో రాందాస్, డిపో మేనేజర్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సమాచారం అందించాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అమృత్ 2.0 పథకం కింద ఎంపికైన కాగజ్‌నగర్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ తయారీకి సంబంధిత శాఖాధికారులు సమగ్ర సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర శ్రద్ధశుక్లా, వరంగల్ ప్రాంతీయ ఉప సంచాకులు ప్లానింగ్ మహిపాల్‌లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మాస్టర్ ప్రాణాళిక రూపొందించడంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాగజ్‌నగర్ మున్సిపాలిటీని అమృత్ 2.0 పథకం కింద ఎంపిక చేసినందున సమగ్ర అభివృద్ధికి సంబంధిత అధికారులు పూర్తి సమాచారాన్ని మున్సిపాలిటీకి అందించాలని తెలిపారు. గత పది సంవత్సరాల క్రితం నుంచి గల వివరాలను ఇంకో 50 సంవత్సరాల ముందు వరకు అవసరమైన రహదారులు, తాగు నీరు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, చెరువుల అభివృద్ధి, బీపీఎల్ కుటుంబాలు, మురికి ప్రాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి అన్ని అంశాలపై సమగ్ర వివరాలు అందించాలని తెలిపారు. తద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక రూపొందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రసుతత స్థితిని అర్థం చేసుకోవడానికి భవిష్యత్ అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని చెప్పారు. డిజిటల్ మ్యాపింగ్‌లో భూ వినియోగ మ్యాప్‌లు రూపొందించవచ్చని, నూతన డేటాను ప్రతిబింబించేలా జీఐఎస్ ఆధారిత ప్రణాళికలను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. తరగదుల వారీగా జనాభా ప్రాతిపదికన ప్రజల అవసాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాస్ రూపొందించాలని, ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించే విధంగా రూపకల్పన చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం కాని కార్మిక సమస్యలు

**మందమర్రి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో గెలిచిన సంఘాల అసమర్ధత మూలంగా కార్మికుల సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాన్ని నేర్చుకోవడం లేదని సింగరేణి కాంగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ సిబిటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి ఆరోపించారు. ఏరియాలోని కేకే ఓసీపీ లో బుధవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సంవత్సరం కిందట క్లరికల్ కోసం ఇచ్చిన నోటిఫికేషన్కు పరీక్ష నిర్వహింప చేయడం, ప్రతి నెల జరిగే మెడికల్ బోర్డు దుర్మార్గమన్నారు. రెండు సంవత్సరాల కాల పరిమితి ఉన్న కార్మికులను మెడికల్ కు అప్లై చేసుకోమని చెప్పి అప్లై చేసుకున్న కార్మికులకు వారి రిటైర్మెంట్ దగ్గరికి




వస్తున్న మెడికల్ బోర్డుకు పిలవకుండా ఉండి డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టడానికి యాజమాన్యం ప్రయత్నం చేస్తుంటే గెలిచిన సంఘాలు సింగరేణి యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. డ్యూటీలు చేయని కార్మికులకు తూతూమంత్రంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి సమస్యలకు సరైన కారణాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి కుండా పని చేయలేదని అపవాదు మోపుతూ ఛార్జ్ షీట్లు ఇస్తూ యాజమాన్యం 150 కన్నా తక్కువ మస్టర్లు ఉన్నవారిని డిస్మిస్ చేయడానికి సర్క్యులర్ ఇవ్వడం సరికాదన్నారు. ఇప్పటివరకు గెలిచిన సంఘాల మేనిఫెస్టోలో ఉన్న మొదటి డిమాండ్లో సొంతింటి కల పెర్క్స్ మీద ఐటి మాఫీ మారుపేర్ల వంటి సమస్యలను పరిష్కారానికి అతి గతి లేదని మళ్ళీ జరిగే సింగరేణి ఎన్నికల్లో ఇవే హామీలు కార్మికులకు చెప్పేలా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. గెలిచిన కార్మిక సంఘాల పట్ల కార్మికుల్లో నమ్మకం కోల్పోక ముందే ఇప్పటికైనా ఒంటరిగా కాకుండా అన్ని యూనియన్ లను కలుపుకొని యాజమాన్యంపై పోరాటానికి పిలుపునిచ్చే పెద్దన్న పాత్ర పోషించాలని ఆయన హితవు పలికారు.



## ఘనంగా లింబాద్రి గుట్టపై ధ్వజారోహణం

**భీమ్‌గల్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
భీమ్‌గల్ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా లింబాద్రిగుట్ట గోవింద నామస్మరణతో మారుమోగింది. భక్తిశ్రద్ధలతో బుధవారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మండలంలో గరుధ పఠం పై స్వామివారి ఉత్సవ మూర్తుల ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు.

## మదన పోచమ్మ జాతర తేదీలు ఖరారు



**కోటపల్లి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలంలోని జనగామ గ్రామంలో మదన పోచమ్మ జాతర తేదీలను ఖరారు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 5న చెన్నూర్ గోదావరి నది లో అమ్మవార్లకు స్నానం, 8న రథాల శోభాయాత్ర, 9నబోనాల పండుగ అంగరంగ వైభవంగా బోనాల పండుగ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ తో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఏరియా ఆసుపత్రికి స్పెషలిస్ట్ వైద్యుల రాక




**రామకృష్ణాపూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో నవంబర్ 2, 16 తేదీల్లో హైదారాబాద్‌లోని రానున్నట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ తెలిపారు. కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ, మెడికల్ గ్యాస్ట్రోనెటరాలజీ వైద్యులు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మందమర్రి జీఎం దేవేందర్ బదిలీ

**మందమర్రి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
సింగరేణిలో ఆరుగురు అధికారులను బదిలీ అయ్యారు. ఈ మేరకు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్‌ను జీఎం (పీఅండ్‌పీ) కార్పొరేట్, ఎస్‌టుటూ జీఎం ఆర్. విజయ ప్రసాద్‌ను (జీఎం హెచ్‌ఆర్డీ) కార్పొరేట్‌కు బదిలీ చేశారు. బదిలీ అయిన అధికారులు సంబంధిత సంస్థ డైరెక్టర్లకు రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## విద్యార్థుల బ్యాంకు ఖాతా వివరాలను సవరించుకోవాలి

**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తమ విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ వివరాలను సవరించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.టి.ఎఫ్. ప్రొసీడింగ్ లను జనరేట్ చేసి ట్రెజరీకి అప్ లోడ్ చేసినప్పుడు విద్యార్థుల ఈ– పాస్ బ్యాంక్ ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ సరిగా లేదని చూపిస్తుందని, ఈ కారణంగా బిల్లులు ట్రెజరీకి అప్లోడ్ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ తనిఖీ చేసుకోవాలని, సవరించేందుకు, ఎం. టి. ఎఫ్. బిల్లులు జారీ చేయడానికి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్ – 5 లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పూర్తి వివరాలతో జాబితా తయారుచేసి ఆయా కళాశాలల కవరింగ్ లేఖలతో సమర్పించాలని తెలిపారు.

## టెక్నికల్ అసిస్టెంట్లను ప్రభుత్వపరంగా ఆదుకోవాలి

**నార్నూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో వివిధ కారణాలతో మృతి చెందిన టెక్నికల్ అసిస్టెంట్లను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బేర్ ఫుట్స్ టెక్నీషియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు సచిన్ జాదవ్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆధ్వర్యంలో మృతి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సచిన్ జాదవ్ మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లకు పని భారం పెరుగుతుందని, విధి నిర్వహణలో మృతి చెందిన టెక్నికల్



అసిస్టెంట్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు జాదవ్ కైలాస్, జాదవ్ సురేష్, మోహన్, షాదిక్ అలీ, జ్యోతి, జంగు తదితరులున్నారు.

## తెలంగాణలో వర్ష బీభత్సం.. పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
మొంథా తుపాను తెలంగాణపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాల ధాటికి రాష్ట్ర తడిసి ముద్దయింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. నగరాల్లో, పట్టణాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. తాజాగా ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మొంథా తుఫాను ప్రభావంతో రేపు పలు జిల్లాల్లోని స్కూళ్లకు అధికారులు సెలవు ప్రకటించారు.

## తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య



**గుడిహత్నూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
తాగుడుకు బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మన్నాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మన్నాపూర్ గ్రామానికి చెందిన నల్వాడ్ విట్టల్ వ్యవసాయం చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తుండేవాడు. గత కొంతకాలంగా తాగుడుకు బానిసయ్యాడు. నిత్యం తాగి వచ్చి భార్యతో ఇంట్లో తరచూ గొడవపడేవాడు. సోమవారం సాయంత్రం మద్యం తాగి వచ్చాడు. మళ్లీ మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని భార్యతో గొడవపడ్డాడు. తన వద్ద డబ్బులు లేవని నువ్వు రోజు ఎందుకు తాగి వస్తున్నావని భార్య అనడంతో భార్యతో గొడవ పడ్డాడు. కోపంలో ఇంటి నుంచి వెళ్లిపోయి రాత్రి 10 గంటలకు పురుగుల మందు తాగానని తన పెదనాన్నకు ఫోన్ ద్వారా తెలిపాడు. వారు హుటా హుటిన విట్టల్ దగ్గరికి వెళ్ళగా పురుగుల మందు తాగి పడి ఉన్నాడు. అది గమనించిన వారు వెంటనే ఆదిలాబాద్ లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు.



## రహదారి ప్రమాదాల నియంత్రణపై దృష్టి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, అదనపు ఎస్పీ చిత్తరంజన్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కిసి రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రవాణా, ఆర్టీసీ, వైద్య శాఖల అధికారులు, జాతీయ రహదారుల సంస్థ అధికారులతో బుధవారం రహదారి ప్రమాదాల నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు నియంత్రించేందుకు అవసరమైన సూచికలు ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలు ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రక్షణ పరమైన సూచిక బోర్డులు, వేగ నియంత్రణ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీటు బెల్టు ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారిపై వేగ నియంత్రణ సూచికబోర్డులు ఉన్న గ్రామాలలో సర్వీసు రహదారులకువేగ నియంత్రికలను ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రతి అయిదు కిలో మీటర్లకు వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేఅలని, ప్రమాదాలు జరిగిన వెంటన క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్‌ను జాతీయ రహదారుల సంస్థ అధికారులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖ తమ పరిధిలోని రహదారులపై గుంతలను వెంటనే పూడ్చాలని, కలవర్టులు, వంతెనల మరమ్మతు పనులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపలిటీలు, మండల కేంద్రాలలో రహదారులు అక్రమణ జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించా లని, మున్సిపాలిటీల్లో రద్దీగా ఉండే ప్రాంతాలలో రహదారి భద్రతలపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతీయ రహదారులపై పశువులు సంచరించకుండా సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు వేగంగా వాహనాలను నడపకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయం నుంచి గుండి ఫై ఓవర్ వంతెన వరకు ప్రధాన రహదారి పనులు త్వరగా చేట్టాలన్నారు. ఆర్టీసీ బస్సులు, విద్యా సంస్థ బస్సులు కండిషన్‌లో ఉండే విధంగా చర్యలు తెలిపారు. ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



## రాశీ డేటింగ్ రూమర్లు..

యంగ్ బ్యూటీ రాశీ ఖన్నా తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ ఫొటో డేటింగ్ రూమర్లకు తెరలేపింది. అసలు రాశీ షేర్ చేసిన పోస్ట్ ఏంటో ఇక్కడ తెలుసుకోండి. నటి రాశీ ఖన్నా అటు టాలీవుడ్, బాలీవుడ్ లో వరుస ప్రాజెక్టులు చేస్తూ ఫుల్ బిజీగా ఉంది. ఇటీవలే సిద్ధూ జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' సినిమాలో మెరిసిన ఈ ముద్దుగుమ్మ.. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' తో పలకరించనుంది. అటు బాలీవుడ్ లో 'తలాఖోన్ మే ఏక్', బ్రిడ్జ్ సినిమాలతో బిజీగా ఉంది. '120 బహద్దూర్' షూటింగ్ ఇప్పటికే పూర్తవగా త్వరలో విడుదల కానుంది. ఇదిలా ఉంటే.. తాజాగా రాశీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. ఇందులో రాశీ ఒకరిని హగ్ చేసుకున్న ఫొటోను పంచుకుంది. దీనికి "The world feels sotter in a hug" అంటూ క్యాప్షన్ జోడించింది. రాశీ షేర్ చేసిన ఈ పోస్ట్ ఆమె ప్రేమ జీవితం గురించి నెట్టింట రకరకాల ఊహాగానాలకు తెరలేపింది. ఈ పిక్ చూసిన కొందరు నెటిజన్లు రాశీ ప్రేమలో ఉన్నారా? అంటూ కామెంట్లు పెడుతున్నారు. రాశీ హగ్ చేసుకున్న ఆ వ్యక్తి ఎవరు? అని తెలుసుకోవడానికి చాలా ఆసక్తి చూపుతున్నారు నెటిజన్లు. ఇది కాస్త సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ కావడంతో.. రాశీ మళ్ళీ వెంటనే ఆ పోస్టును డిలీట్ చేశారు. ఇలా రాశీ వెంటనే పోస్ట్ డిలీట్ చేయడం మరింత ఆసక్తికరంగా మారింది.



## ఓటీటీలోకి 'కాంతారా చాప్టర్ 1'..

ఇటీవలే థియేటర్స్ లో విడుదలైన రిషబ్ శెట్టి 'కాంతారా చాప్టర్ 1' భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ ఏడాది విడుదలైన భారతీయ సినిమాల్లో అత్యధిక వసూళ్లను కలెక్ట్ చేసిన చిత్రంగా రికార్డ్ క్రియేట్ చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 828 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ముఖ్యంగా కన్నడలో భారీ బాక్సాఫీస్ హిట్ గా నిలిచింది ఈ చిత్రం. కన్నడ రాష్ట్రంలో ఈ ఏడాది రూ. 250 కోట్ల క్లబ్ లో చేరిన తొలి చిత్రంగా నిలిచింది. ఇప్పటివరకు సక్సెస్ ఫుల్ థియేట్రికల్ రన్ పూర్తి చేసుకొని.. ఇప్పుడు ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. అక్టోబర్ 31 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. కన్నడ, తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం భాషల్లో అందుబాటులో ఉంటుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు ప్లాట్ ఫార్మ్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ సినిమా హక్కులను ప్రైమ్ భారీ ధరకు కొనుగోలు చేసినట్లు సమాచారం. మైథలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ చిత్రానికి రిషబ్ శెట్టి స్వయంగా దర్శకత్వం వహించారు. హీరోగా, దర్శకుడిగా మరోసారి సత్తా చాటారు రిషబ్. 2022లో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న 'కాంతారా' ప్రీక్వెల్ గా 'కాంతారా చాప్టర్ 1' తెరకెక్కించారు. ఇందులో రుక్మిణీ వసంత్ కథానాయికగా నటించగా.. గుల్షన్ దేవయ్య, జయరామ్, ప్రమోద్ శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## మెగా 158లో ప్రభాస్ బ్యూటీ..

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్ గా గుర్తింపు తెచ్చుకున్న చిరంజీవి ఏడు పదుల వయసులో కూడా వరుసగా చిత్రాలు ప్రకటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు చివరిగా 'వాల్తేరు వీరయ్య' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న చిరంజీవి.. ఆ తర్వాత వచ్చిన 'భోళాశంకర్' సినిమాతో డిజాస్టర్ ను చవిచూశారు. ఇక విశిష్ట మల్లిడి దర్శకత్వంలో 'విశ్వంభర' సినిమా షూటింగ్ అయితే పూర్తి చేశారు కానీ విడుదలకు మాత్రం నోచుకోలేదు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ చేయబోతున్నారు.ఇదిలా ఉండగా మరొక వైపు ఈ ఏడాది సంక్రాంతి బరిలో దిగి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బ్లాక్ బాస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు' అనే సినిమా చేస్తున్నారు చిరంజీవి. ఈ సినిమాలో నయనతార హీరోయిన్గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే యేడాది సంక్రాంతి సందర్భంగా విడుదల కాబోతోంది. ఇదిలా ఉండగా మరొకవైపు చిరంజీవి తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తనకు వాల్తేరు వీరయ్య సినిమాతో మంచి విజయాన్ని అందించిన డైరెక్టర్ బాబి కొల్లి దర్శకత్వంలో 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్ తో ఒక సినిమా అనౌన్స్ చేశారు. ఈ సినిమా ఈ ఏడాది డిసెంబర్లో షూటింగ్ జరుపుకోనుంది.ఇదిలా ఉండగా ఈ సినిమాలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న కిది రాజాసాబ్ ' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్న మాళవిక మోహనన్ హీరోయిన్గా నటిస్తోంది అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలు చాప కింద నీరులా వ్యాపిస్తున్న నేపథ్యంలో తాజాగా దీనిపై స్పందించింది మాళవిక మోహనన్. ఆమె తన ట్విట్టర్ అధికారిక ఖాతా ద్వారా.. "మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బాబీ దర్శకత్వంలో రానున్న మెగా 158 సినిమాలో మాళవిక మోహనన్ నటిస్తోంది అంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే ఇవి నా వరకు చేరాయి. నిజానికి నా కెరియర్ లో ఒక్కసారైనా నేను చిరంజీవి లాంటి అగ్ర కథానాయకుడితో నటించాలని కోరుకుంటున్నాను. ఆ రోజు కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నాను. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్టులో నేను నటిస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. నేను ఇందులో నటించడం లేదు" అంటూ ఆమె క్లారిటీ ఇచ్చారు. మొత్తానికైతే ఒక్క పోస్టుతో రూమర్స్ కి చెక్ పెట్టారు మాళవిక మోహనన్.ఈ ముద్దుగుమ్మ ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. ప్రముఖ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ తొలిసారి నటిస్తున్న హారర్ బ్యాక్ డ్రాప్ మూవీ ది రాజా సాబ్. ఇందులో నిధి అగర్వాల్ , రిద్ది కుమార్ తో పాటు మాళవిక మోహనన్ కూడా స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. అంతేకాదు ఇదే ఆమె తొలి తెలుగు చిత్రం కూడా కావడం గమనార్హం.



## రాఘవ లారెన్స్ బర్త్ డే స్పెషల్..

ప్రపంచం అతని ధైర్యానికి తలవంచుకుంది. "మనసులో సంకల్పం ఉంటే ఏదీ అసాధ్యం కాదు" అని నిరూపించిన వ్యక్తి రాఘవ లారెన్స్. నేడు అతని పుట్టినరోజు సందర్భంగా ఆయన జీవిత ప్రయాణంలోని కొన్ని ముఖ్య ఘట్టాలను తెలుసుకుందాం. 1976 అక్టోబర్ 29న చెన్నైలోని రాయపురంలో జన్మించిన రాఘవ్ లారెన్స్ చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు. చిన్న వయసులోనే ఆయనకు బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు తేలింది. దీని కారణంగా చాలా కాలం పాటు చికిత్స పొందారు. అయినా ఆయన ధైర్యం కోల్పోలేదు. ఆ వ్యాధిని జయించి కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఆయన రాఘవేంద్ర స్వామి భక్తుడు, అందుకే ఆయన పేరును "రాఘవ్ లారెన్స్"గా మార్చుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా రాఘవ్ లారెన్స్‌కు సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం రజనీ పంపిన వాయిస్ మెసేజ్ విన్న తర్వాత లారెన్స్ ఎంతో సంతోషపడ్డారు. సోషల్ మీడియాలో తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "తలైవర్ ప్రేమకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను" అని రాశారు. రజనీ, లారెన్స్ మధ్య ఉన్న గౌరవం, ఆధ్యాత్మిక బంధం అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. రాఘవ్ లారెన్స్ జీవితం చిన్న వయసులోనే కష్టాల మధ్య సాగింది. ఆయన ఒకప్పుడు కారు క్లీనర్‌గా పనిచేశారు. అప్పుడు ఫైట్ మాస్టర్ సూపర్ సుబ్రాయన్ కారు శుభ్రం చేసే బాధ్యత ఆయనకు ఉండేది. అదే సమయంలో ఆయనకు డాన్స్ అంటే ఆసక్తి. ఒకరోజు రజనీకాంత్ ఆయన డ్యాన్స్ చూసి మెచ్చి డాన్సర్స్ యూనియన్‌లో చేర్చుకోవడానికి సహాయం చేశారు. అదే రాఘవ్ జీవితానికి మలుపు అయ్యింది. లారెన్స్ మొదట కొరియోగ్రాఫర్‌గా సినీ రంగంలో అడుగుపెట్టారు. తర్వాత నటుడిగా, దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. ఆయన తెరకెక్కించిన కాంచన సిరీస్ సినిమాలు సూపర్ హిట్స్ అయ్యాయి. 2001లో తన పేరును "రాఘవేంద్ర" నుండి "రాఘవ్"గా మార్చుకున్నారు. నేడు ఆయన తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో ప్రముఖ స్థానం సంపాదించారు. కష్టాలను జయించి జీవితంలో విజయాన్ని సాధించిన రాఘవ్ లారెన్స్ తన పట్టుదలతో అందరికీ స్ఫూర్తి అయ్యాడు. బ్రెయిన్ ట్యూమర్‌ను జయించి, కారు క్లీనర్‌గా మొదలైన జీవితం నుంచి టాప్ దర్శకుడిగా ఎదిగాడు. ఈ రోజు ఆయన పుట్టినరోజు కావడం విశేషం.






# రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా - గొల్లఘాట్ గ్రామంలో పర్యటన - విద్య, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ఆరా**

**ఆదిలాబాద్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)** ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం భీంపూర్ మండలంలోని గొల్లఘాట్ గ్రామంలో పీఎం-జన్మన్ పథకం ద్వారా మంజూరైన రహదారి పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు తక్షణమే ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌తో పాటు పంచాయతీ రాజ్ విభాగం ఈఈ శివరాంను ఆదేశించారు. గ్రామీణ రహదారులు పూర్తి అయితే ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తాగునీటి సరఫరా లోపం గురించి తెలియజేయగా, కలెక్టర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భీంపూర్ మండలం జెడ్పీ రోడ్డునుంచి గొల్లఘాట్ వరకు 5 కిలోమీటర్ల రహదారి పనికి రూ. 448.00 లక్షలు, అదేవిధంగా ఆదిలాబాద్ రూరల్ మండలం జెడ్పీ రోడ్డునుంచి బుర్కి వరకు 7 కిలోమీటర్ల రహదారి పనికి రూ. 614.00 లక్షలు అంచనా వ్యయంతో పీఎం-జన్మన్ నిధులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, శానిటేషన్ కార్యక్రమాలు, ప్రజా సేవల అమలుపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సతీష్ సంబంధిత వివరాలను అందించారు. అదే విధంగా గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సూచిస్తూ, విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. భోజన స్టాక్, విద్యార్థుల హాజరును పరిశీలించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాల ప్రయోజనం ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఆదిలాబాదు గ్రామీణ మండలం అశోదబుర్కీ గ్రామానికి పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న పీఎం జన్మన్ రోడ్డు పనులను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ శివరాం, తహసీల్దార్ నలంద ప్రియ, ఉపాధ్యాయుడు లక్ష్మీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల బియ్యం..ఫర్ సేల్..!

- ఆగని రేషన్ బియ్యం దందా..
- లబ్ధిదారుల నుంచి సేకరణ.. క్వింటాళ్లుగా విక్రయం..
- యథేచ్ఛగా మహారాష్ట్రకు తరలింపు
- కేసులతోనే సరి పెడుతుండడంతో మళ్లీ అదే దందా..
- కొమురం భీం జిల్లాలో ఇష్టారాజ్యం
- పీడీ యాక్టుకు అవకాశం ఉన్నా దృష్టి సారించని అధికారులు
- జోరుగా రేషన్ బియ్యం దందా
- అ రవాణాకు ప్రత్యేక లారీలు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మహారాష్ట్రకు ఎగుమతి
- రోజుకు లక్షల్లో బియ్యం వ్యాపారం
- రూ. కోట్లకు పడగలెత్తుతున్న స్మగ్లర్లు
- అన్ని తెలిసినాజంకుతున్న అధికారులు
- జిల్లాలో యథేచ్ఛగా అక్రమ వ్యాపారం

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)** జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మూడు పువ్వులు.. ఆరు కాయలుగా కొనసాగుతోంది. పక్కనే మహారాష్ట్ర ఉండడంతో ఇక్కడ తక్కువ ధరకు కొని అక్కడ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇక్కడ ఒక్కో కుటుంబం నుంచి కిలల లెక్కన కొనుగోలు చేసి క్వింటాళ్ల లెక్కన బయట విక్రయి స్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు అప్పుడప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు తప్పితే లోతుగా దర్యాప్తు చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. ప్రజాపంపిణీ బియ్యం పక్కదారి పడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన తరువాత కొన్ని నెలలు వరకు స్తబ్దుగా ఉన్న రేషన్ బియ్యం వ్యాపారులు ఇప్పుడు అక్రమ బియ్యం రవాణాకు తెరలేపారు. రాజకీయ అండదండలతో వ్యవహారానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రేషన్‌బియ్యం సేకరణకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ముఠాలు పని చేస్తున్నాయి. చైన్‌సిస్టంలా పని చేస్తూ ఒకరినుంచి ఒకరు ప్రజల నుంచి బియ్యం సేకరిస్తు న్నారు. వాటిని పెద్దమొత్తంలో సేకరించి మహారాష్ట్రకు తరలిస్తూ సొమ్ము చేసు కుంటున్నారు. సేకరించిన బియ్యానికి కిలోకు రూ.10వరకు కమీషన్ మిగులు తుండటంతో చాలా మంది దీనిని వృత్తిగా మలుచుకుంటున్నారు. నిత్యం రవాణా జరుగుతూనే ఉన్నా ఎప్పుడో ఒక్కసారి పట్టుబడటం గమనార్హం. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మళ్లీ రేషన్ బియ్యం అక్రమ దందా మొదలైంది. ఆసిఫాబాద్, వాంకిడి కేంద్రాలుగా రాత్రివేళల్లో బియ్యాన్ని స్మగ్లర్లు సరిహద్దు దాటిస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వం హెచ్చరిస్తున్నా.. మరో వైపు అధికారులు నిఘా పెడుతున్నామని చెబుతున్నా జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదు. ప్రతినెలా టన్నుల కొద్ది బియ్యం పక్కదారి పడుతునే ఉన్నాయి. నియంత్రించాల్సిన అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో బియ్యం అక్రమ దందా మూడు లారీలు.. ఆరు లోడ్లుగా సాఫీగా సాగుతోంది. డీలర్లు స్మగ్లర్లతో కుమ్మక్కవ్వడంతో తమకు ఎదురెలేదన్నట్లు చెలరేగిపోతున్నారు. జిల్లాలో 15 మండలాల్లో 334 గ్రామ పంచాయతీలు ఉండగా 303 రేషన్ దుకాణాలున్నాయి. 1,39,784 ఆహారభద్రత, 13,024 అంత్యోదయ, 21 అన్నపూర్ణ కార్డులున్నాయి. అలాగే ప్రభుత్వం నూతనంగా 25 వేల రేషన్ కార్డులను మంజూరు చేసింది. వీరికి ప్రతి నెల సుమారు 3.5 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లబ్ధిదారులకు ఆరు కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. జిల్లా కేంద్రంతో పాటు పట్టణ ప్రాంతాల్లో బియ్యాన్ని స్మగ్లర్లు కిలోకు 30 నుంచి 35 రూపాయల వరకు చెల్లించి జిల్లా వ్యాప్తంగా కోనుగోలు చేసిన బియ్యాన్ని ఇటు వాంకిడి. అటూ కౌటాల, సిర్పూర్ టీ మండలాల మీదుగా అర్ధరాత్రి ఆటో, సుమో, డీసీఎం, ఐచార్ వాహనాల్లో రాష్ట్రాన్ని దాటిస్తున్నారు. మరీ కొందరు ఇదే బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి కిలో రూ.50 నుంచి 60 చొప్పున మార్కెట్‌లో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**కొంతకాలం దందాకు బ్రేక్..**

సాఫీగా సాగిపోతున్న బియ్యం అక్రమ దందాకు.. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం అమలులో దందాకు కొంతకాలం బ్రేక్ పడింది.. దీంతో ఇదే వృత్తిని జీవనాధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్న స్మగ్లర్లకు ఎదురుదెబ్బ తగిలి అజ్ఞాతంలో వెళ్లిపోయారు. అయితే ప్రస్తుతం జిల్లాలో మళ్లీ దందా మొదలు కావడంతో స్మగ్లర్లు మార్కెట్‌లో హాల్ చల్ చేస్తున్నారు. ఐదు రోజుల క్రితం వాంకిడి నుంచి మూడు వాహనాల్లో నింపి రాత్రి 10 గంటల ప్రాంతంలో హైవే మీదుగా సరిహద్దు దాటించారు. అదే హైవే కు అనుకొని పోలీస్ స్టేషన్‌తో పాటు వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్టు ఉన్న తనిఖీ కొరవడంతో యథేచ్ఛగా వెళ్లిపోతున్నారు.

**గతంలో పట్టుబడిన వారే...**

అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని తరలించేటప్పుడు గతంలో పోలీసులు, విజిలెన్స్ టాస్క్ ఫోర్స్ అధికారులకు పట్టుబడుతున్నావారే..!ఈ బియ్యం అక్రమ దందాను మళ్లీ యధావిధిగా చేస్తున్నారు. బలమైన కేసులు నమోదు చేయక పోవడంతో స్మగ్లర్లు రెచ్చిపోయి దందాను యథేచ్ఛగా కానిచ్చేస్తున్నారు. ఒక్క వాంకిడి మండలంలోనే పది గ్రూప్ల గ్యాంగ్‌గా ఏర్పడి గ్రామాల్లో తిరిగి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి పక్క రాష్ట్రమైన మహారాష్ట్రకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులో చాలామంది పట్టుబడ్డిన కేసులు నమోదైన వారు ఉన్నారు. అయినా ఇదే వృత్తిని వదిలేయకుండా కొన సాగిస్తుండటం గమనార్హం.



# నిండా ముంచిన.. మొంథా

■ ఎడతెరిపిలేని వర్షం ■ నేలవాలిన వరి పంట ■ అన్నదాతల్లో ఆందోళన



**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)** మొంథా తుపాన్ కారణంగా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. గడిచిన 24 గంటల వ్యవధిలో జిల్లాలో 10.4 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. గరిష్టంగా చెన్నూరు మండలంలో 31.2 మిల్లీమీటర్ల వర్షం పడగా, కోటపల్లిలో 22.4 మిల్లీమీటర్లు, వేమనపల్లి మండలంలో 21.8 మిల్లీమీటర్లు, భీమారం మండలంలో 12.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నస్పూర్ మండలంలో మొంథా తుపాన్ ప్రభావం కారణంగా నస్పూర్ పట్టణంలో బుధవారం వర్షం కురిసింది. వరి కోతలు, పత్తి ఏరే సమయం కావడం వీటిపై తుపాన్ ప్రభావం పడింది. ఉదయం నుంచి కురుస్తున్న వర్షం వలన రోడ్లపై వర్షపు నీరు, అంతర్గత రహదారులు చిత్తడిగా మారాయి. వర్షంతో పాటు గాలి వీస్తున్నందున నస్పూర్, సీతారాంపల్లి గోదావరి నది తీరం, చెరువుల కింద సాగు చేసిన వరి పంట అక్కడక్కడ నేలవాలింది. చేతి కందే సమయంలో తుపాన్ నష్టం కలిగిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు సాగు చేపట్టిన నాటినుంచి ఏదో విధంగా పంటలకు నష్టం కలుగుతూనే ఉందన్నారు. ప్రస్తుతం మొంథా తుపాన్ వలన కోతకు వచ్చిన వరి పంట నేలవాలిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మందమర్రి పట్టణంలో బుధవారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. మధ్యాహ్నామే చీకటిలా మబ్బులు కమ్మేశాయి. ఈదురు గాలులతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. వర్షానికి రోడ్లపై వరద నీరు ప్రవహిస్తోంది. రామన్ కాలనీ నుంచి కేకే 5 బంగ్లాస్ వరకు రోడ్లపై నుంచి వరద నీరు ప్రవహించింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కేకే 5 ఫిల్టర్ బెడ్ ఏరియాలోని నివాసాల్లోకి, లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. పట్టణం నుంచి శంకర్‌పల్లెకు వెళ్లే రోడ్డు కొట్టుకుపోయి కంకర తేలింది. భాగ్యనగర్ కాలనీ, కూరగాయల మార్కెట్‌లో నీరు చేరింది. కార్మెట్ హైస్కూల్ సమీపం నుంచి వచ్చే వరద నీరు పక్కనే ఉన్న క్వార్టర్లలోకి చేరుతుందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. పాలచెట్టు నుంచి దొరల బంగ్లా వరకు రోడ్డు కనిపించకుం డా వరద నీరు ప్రవహించింది. సీఈఆర్ క్లబ్, పాకిస్తాక్ క్యాంపు వద్ద గల పాలవాగు ఉప్పొంగి ప్రవహించింది. వర్షంతో చిరు వ్యాపారాలకు గిరాకీలు లేకుండాపోయాయి. వర్షం వల్ల గనులకు కార్మికుల హాజరు శాతం తగ్గింది. ఓసీపీల్లో వర్షంతో కొంత ఉత్పత్తికి ఆటంకం కలిగింది. బెల్లంపల్లి పట్టణంలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో ప్రజలు ఎవరు బయటకు రాలేదు. భారీ వర్షం కారణంగా పట్టణంలోని పలు రహదారులు జలమయమయ్యాయి. మండలంలోని పలు గ్రామాల్లో పత్తిపంటకు తీవ్ర నష్టం కలిగింది. జన్నారం మండలంలో కొద్దిపాటి వర్షం పడడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఉదయం నుంచి వర్షం కురవడంతో ప్రజలు బయటకు రాలేదు. కాసిపేటలో తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లనుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి నల్లబడడంతో నష్టం వాటిల్లనుంది. వరి పొట్టదశలో ఉండడం వల్ల చీడపీడలు ఎక్కువగా ఆశిస్తున్నాయి. దీంతో వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లనుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

అమృత్2.0 పథకం క్రింద జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.టి.సి.పి. సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, మంచిర్యాల డి.టి.సి.పి.ఓ. సంపత్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, మందమర్రి మున్సిపల్ అధికారులకు మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్ధవంతంగా చేపట్టాలని తెలిపారు. నగరం ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్‌లు రూపొందించవచ్చని, నూతన డేటాను ప్రతిబింబించేలా జి ఐ ఎస్ ఆధారిత ప్లాన్‌లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, తరగతుల వారీగా జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర ప్రజాసేవలు ప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37.67 కిలోమీటర్ల ఏరియాలో, మందమర్రి మున్సిపల్ పరిధిలో 38.98 కిలోమీటర్ల ఏరియాలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని, సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని, కార్యక్రమ నిర్వహణ కొరకు టిపిబిఓలు, వార్డు ఆఫీసర్ లను సహాయకులుగా నియమించి బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్‌లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జి ఐ ఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## దివ్యాంగ పిల్లలకు

# ఉచితంగా ఉపకరణాలు

**తాండూర్, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

ఆర్టిఫీషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఇండియా (అలిమ్ కో) సంస్థ ద్వారా ఎంపికైన ప్రత్యేక అవసరాల దివ్యాంగ పిల్లలకు తాండూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం భవిత సెంటర్ నందు బుధవారం మండల విద్యాధికారి ఎస్ మల్లేశం ఆధ్వర్యంలో ఉచితంగా ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మల్లేశం మాట్లాడుతూ.. తాండూరు మండలంలోని ప్రత్యేక అవసరాల దివ్యాంగ పిల్లల వైకల్య నిర్ధారణ కోసం సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరాలలో ఉపకరణాలు అవసరమైన వారిని గుర్తించి వివరాలు పంపించగా.. ఎస్ హీన, జీ ప్రణీత్, టీ జ్ఞానతేజన్ అనే ముగ్గురు పిల్లలు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు వెంకటేశ్వర్లు, సతీష్, ఫిజియోథెరిపిస్ట్ వెంకటేష్, తిరుపతి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాల కార్యక్రమం

**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమం 2025 -26 అమలుకు సంబంధించి జిల్లాలోని ఇతర శాఖలతో సమన్వయ సమావేశం జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ అధ్యక్షతన, వయోజన విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పురుషోత్తం మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 31435 నిరక్షరాస్యులు మరియు వారికి చదువు నేర్పించుటకు 3013 వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి ఉల్లాస్ ఆప్‌లో నమోదు చేయడం జరిగిందని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి , ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓడీలకు రేపటి శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని, శిక్షణ కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి, హనుమంత రెడ్డి, జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సకల సదుపాయాల నడుమ

# విద్యార్థులకు నాణ్యమైన విద్య



**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాల నడుమ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, నాణ్యత సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి లతో కలిసి మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారం, విద్యార్థుల అభ్యాసన ఫలితాలు, పరిపాలన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో శిథిలావస్థలో, ఉపయోగానికి పనికిరాని పాత గదులను తొలగించి నూతన భవన నిర్మాణం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని, విద్యుత్ కనెక్షన్ లోపాలను పరిష్కరించేందుకు సంబంధిత విభాగానికి తెలియజేయాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని, విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రహరీగోడ లేని పాఠశాలలకు నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని, మధ్యాహ్న భోజన వంటగదులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా మండల విద్యాధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎఎక్స్ఎల్., ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రాజెక్టులో నమోదైన పాఠశాలలలో సమర్థవంతంగా అమలు చేయాలని, ఉపాధ్యాయులు తమ ఆపారు గుర్తింపు కార్డులను తక్షణమే తీసుకోవాలని, ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజు క్షేత్రస్థాయి సందర్శన చేసి కార్యకలాపాలను పరిశీలించాలని, విద్యార్థులలో మౌలిక నైపుణ్యాలు, అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మంచి ప్రవర్తన అలవాటు చేయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాలు నెలకు ఒకసారి నిర్వహించాలని, ప్రతి సబ్జెక్ట్‌లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు వ్యూహాత్మక పథకాలు రూపొందించాలని తెలిపారు. విద్యార్థులు గత సంవత్సరం ప్రశ్నాపత్రాలను అభ్యాసం చేయడం ద్వారా పరీక్షా సిద్ధతను మెరుగుపరచాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ఫిజిక్స్ వాలా ఖాన్ అకాడమీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ లో అందిస్తున్న బోధన తీరును పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించాలని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి వారి సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బెల్లంపల్లిలో రక్తదాన శిబిరం

**బెల్లంపల్లి, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

పోలీసుల అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్‌లో పోలీసులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసీపి ఏ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు వారోత్సవాల సందర్భంగా పలువురు రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సమాజ హితం కోసం ఏర్పాటు చేసే కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరారు. అనంతరం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తోపాటు పలువురు పోలీసు అధికారులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ హనూక్, తాండూర్, మందమర్రి సిఐలు దేవయ్య, శశిధర్ రెడ్డిల తోపాటు సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ కేయూ జట్టుకు మిమ్స్ విద్యార్థి

**మంచిర్యాల, అక్టోబర్ 29 (ప్రభాత సమాచారం)**

కాకతీయ యూనివర్సిటీలో ఈ నెల 15, 16, 17 తేదీలలో జరిగిన అంతర్జిల్లాల బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబర్చి కాకతీయ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు మంచిర్యాలలోని మిమ్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పీ ఉపేందర్ రెడ్డి బుధ వారం తెలిపారు. నవంబర్ 21, 22, 23 తేదీల్లో బెంగుళూరులో జరిగే సౌత్ జోన్ టోర్నమెంటులో కాకతీయ యూనివర్సిటీ జట్టుకు కెప్టెన్‌గా బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థి ఎన్ అశ్విత ఎంపికైందన్నారు.

